17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 7 ఏప్రిల్ 2024 పేజీలు 8



ప్రజాగళం యాత్రను విజయవంతం చేయండి

2

# 2019 నుంచి నీటి కష్టాలే లేవు

- ఇబ్బందులు లేకుండా పంటలు పండిస్తున్నారు
- గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే రైతులు ఇబ్బందులు
- తాగునీటి కోసం అలమటించేవారు : ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు
- మరో రెండు నెలల్లో సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం : పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల పరిధిలోని వేక నూరు గ్రామంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించగా మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డా॥ సింహాద్రి చంద్రశేఖర రావు, శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు వారి తన యులు యువనాయకులు రామ చరణ్, వికాస్‌లు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ 2019లో అధికారం చేపట్టిన అనంతరం దివిసీమ రైతులకు ఏవిధమైన నీటి కష్టాలు లేవని, గతంలో మాదిరిగా వాటర్ ట్యాంక్‌ల ద్వారా తాగు నీటి సరఫరా చేయ వలసిన అవసరంకూడా రాలేదని తాగు, సాగు నీటికి దివిసీమ రైతాంగం, ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకున్నారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే రైతులు ఇబ్బందులు పడేవారని, దివిసీమ ప్రజలు తాగునీటి కోసం అలమటించేవారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ఆర్.బి.కెలు, మిగతా 2లో



# ఎన్నికల విధులు
## సమర్థవంతంగా నిర్వహించాలి

- హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవాలి
- అతి విశ్వాసం వద్దు
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను క్షుణ్ణంగా చదివి, అవగాహన చేసుకుని, ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎన్నికల అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్‌లో వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికలకు సంబంధించి 16 అంశాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలంటే ఎన్నికల సంఘం నిబంధనలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు క్షేత్ర స్థాయిలో పక్కా కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వహించినప్పుడే విజయవంతం కాగలరని అన్నారు. నిబంధనలు అమలులో ప్రతి అంశంలో చెక్ లిస్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా 2లో...

# సీ - విజిల్‌తో పరిష్కారం



ఈఎస్ఎంఎస్‌ను కూడా పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

అధికార యంత్రాంగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు




**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా అత్యంత కచ్చితత్వంతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. శనివారం సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఆలోపు పూర్తిచేయాల్సిన కార్యకలాపాలపై సీఈవో ముకేష్ కుమార్ మీనా సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘనలపై సీ-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, సీజర్స్ గ్రీవెన్స్ పరిష్కార కమిటీ పనితీరు, ఓటర్ల జాబితాకు సంబంధించి వివిధ ఫారాల పరిష్కారం, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు తదితరాలపై సమీక్షించారు. మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## ప్రజాగళం యాత్రను విజయవంతం చేయండి

పామర్రు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ : ఈనెల 7వ తేదీ ఆదివారం పామర్రులో జరగనున్న తెలుగుదేశం పార్టీ ప్రజాగళం యాత్రను విజయవంతం చేయాల్సిందిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన పామర్రు హెలిపాడ్ స్థలాన్ని, సభా ప్రాంగణ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం సాయంత్రం మూడు గంటలకు హెలికాప్టర్ ద్వారా పామర్రులో పామర్రు దిగుతారని అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్ద ప్రజాగళం సభలో పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండలతెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్, కుదరవల్లి ప్రవీణ్, గొట్టిపాటి లక్ష్మీ దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



అందరూ గత ఎన్నికలలో అనుభవం గలవారే, కానీ అన్ని తెలుసులే అనే అతి విశ్వాసం వలదన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 1763 పోలింగ్ కేంద్రా లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన 390 పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. వెబ్ క్యాస్ట్ నిర్వహణకు నోడల్ అధికారిని నియమించాలని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులకు కలెక్టర్ సూచించారు. అదనపు బందోబస్తు ఏర్పాట్ల కోసం 3 కంపెనీల సిఐఎస్ఎఫ్ బృందాలు జిల్లాకు చేరుకున్నాయని అదనపు ఎస్పీ జి వెంక



టేశ్వరరావు కలెక్టర్ కు వివరించారు. ఎన్నికలకు సంబం ధించిన మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఏఎస్ పి జి వెంకటేశ్వరరావు, రిటర్నింగ్ అధికారులు పి వెంకటరమణ, డి రాజు, ఎం వాణి, పి పద్మావతి, శ్రీదేవి, బాలసుబ్రమణ్యం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## సీ - విజిల్‌తో పరిష్కారం



ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా వివిధ మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, నివేదిక నిర్వహణ వ్యవస్థలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా పోస్టర్లు, బ్యానర్ల ఏర్పాటు, వాహనాలు ఉపయోగించడం తదితరాలపై ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 374 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను కూడా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని.. సామాన్య ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరిస్తున్నట్లు వివరించారు. జిల్లాస్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు సీజర్ కేసులను పరిష్కరిస్తున్నామని.. ఇప్పటివరకు 41 కేసులను రిలీజ్ చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు. వీసీ అనంతరం కలెక్టర్ డిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటా.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జిల్లాలో ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. 11 అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీస్ చెక్‌పోస్టులు, 2 సెబ్ చెక్‌పోస్టులు, ఏడు ఇంటర్ డిస్ట్రిక్ట్ పోలీస్ చెక్‌పోస్టుల వద్ద నిఘా, సీజర్లపై చర్చించి.. కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. సమావేశంలో నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 2019 నుంచి నీటి కష్టాలే లేవు..



(మొదటిపేజీ తరువాయి)

సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి సమస్యను తెలుసుకుంటూ రైతులకు నీటి కష్టాలు లేకుండా పుష్కలంగా త్రాగు, సాగు నీటిని అందించగలిగామన్నారు. 22ఎ చుక్కల భూముల సమస్యను 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని సింహాద్రి చెప్పినవిధంగానే పరిష్కరించడం జరిగిందన్నారు. ఆ విధంగా 22ఎ సమస్య పరిష్కరించడానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవనిగడ్డకు డయాలసిస్ సెంటర్, అవనిగడ్డ -కోడూరు ప్రధాన రహదారి వంటి అనేక సమస్యలను వివరించడంతో సిఎం ఇచ్చిన మాట ప్రకారం వాటిని నెరవేర్చి ఓటు అడుగుతానని ఎన్నికల అయిన తరువాత వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని, కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని అదే విధంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్క ఓటరు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులను, అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని సింహాద్రి ప్రజలను కోరారు. పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల మంచి కోరే నాయకులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలకు మంచి జరిగే ఏ విషయం తన దృష్టికి తీసుకువెళ్ళిన అమలు చేసే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, పేద ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ పేదలకు అవసరం అయిన ప్రతి ఒక్క పని చేస్తున్నారన్నారు. మరో రెండు నెలల్లో రెండవ సారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి వాలంటీర్ల వ్యవస్థ ద్వారా గడప వద్దకే ఉదయం 5గంటలకు ఫెంక్షన్ అందచేస్తారన్నారు. సింహాద్రి రమేష్‌బాబు తనయుడు వికాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 58 నెలల కాలంలో ప్రతి నెల ఉదయం 5 గంటలకే గడప వద్దకే ఫెంక్షన్ రాకుండా ఆగిందా... అని మాయ మాటలు చేప్పే చంద్రబాబు నాయుడుకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఒక నాయకుడు పార్టీలు, జెండాలు మార్చే అలవాటు లేదంటూనే సీటు కోసం 14 సంవత్సరాలుగా జనసైనికులు పడుతున్న కష్టాన్ని దోచుకున్నాడని, సీటు కోసం ఎన్ని పార్టీలైన మారుతాడని, ఈ నాయకుడు ఎన్నికల సమయంలో మాత్రమే కనబడతాడని మన ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్‌బాబు ఎప్పుడు మన మధ్యనే ఉంటూ ప్రతి గడప తొక్కుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. పదవులు మీద ఆశతో పార్టీలు మారే నాయకులకు మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని వికాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, తుంగలవారిపాలెం సర్పంచ్ తుంగల వాసుదేవరావు, ఎం.పి.టి.సి వర్రె నరేష్, వేకనూరు గ్రామ పార్టీ అధ్యక్షులు తుంగల వేణుగోపాలకృష్ణలతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పామర్రులో విస్తృతంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే కైలే



**పామర్రు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** పామర్రు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి, స్థానిక శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ విస్తృ తంగా పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. నియో జకవర్గ కేంద్రమైన పామ ర్రులో ఇంటింటికి మ న కైలే అనే కార్యక్రమం పేరుతో తిరుగుతూ వ్యక్తిగతంగా ప్రతి ఓటర్ ను కలు స్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. గత 5 సంవత్సరాలుగా నియోజవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను చూసి తిరిగి తనకు ఓటు వేసి గెలిపించాలని, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెడుతున్నారు



**నందిగామ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** మండలంలోని లింగాల పాడు గ్రామంలో ఎన్నికల కోడ్ ఉ ల్లంగించి గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించలేని వైఎస్ఆర్ పార్టీ నాయకులు లింగాలపాడు గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ రావు ఇప్పుడు పంచాయతీ పైప్లైన్ ఏర్పాటు చేస్తున్నరనీ కావాలని ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెడుతున్నారనీ దీనిపై నందిగామ ఆర్డీవో మరియు ఎలక్షన్ అధికారి కి అర్జీ ద్వారా వివరించారు. కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామన్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని విక్రమ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి పెద్ద శ్రీనివాసరావు, రాము గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఏషియన్ పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా విరాట్ కోహ్లీ




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత్‌లో అగ్ర గామి పెయింట్, డెకార్ కంపెనీ ఏషియన్ పెయిం ట్స్ కొత్తగా లాంచ్ చేస్తున్న 'ని యో భారత్ లాటెక్స్ పెయింట్' కు క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్ అనేది ప్రత్యేక మైన పాలిమర్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ పెయింట్ అందమైన ఫినిష్, ఎక్కువ కవరేజ్, మెరుగైన వాషబులిటీని అందిస్తుంది. ఈ నియో భారత్ కోసం రూపొందించిన 'కలర్స్ ఆఫ్ ప్రోగ్రెస్' అనే ట్యాగ్‌లైన్ వలే.. ఉజ్వల భవిష్యత్తు కోసం వెతుకుతున్న లక్షలాది మంది భారతీయులకు ఆ లంబనగా నిలిచి విజయాన్ని చేరుకొనే వారి ప్రస్థానానికి ఏషియన్ పెయిం ట్స్ తోడుగా ఉండేందుకు నిర్ణయించుకుందని ఏషియన్ పెయింట్స్ లిమిటె డ్, ఎండీ, సీఈవో అమిత్ సింగల్ పేర్కొన్నారు. విరాట్‌తో కలిసి పని చేస్తు న్నందుకు సంతోషంగా ఉందని, ఈ విన్నూత్న బ్రాండ్‌కు కోహ్లి అంబాసి డర్‌గా వచ్చి ఉత్సాహాన్ని పెంచుతున్నారని ఆయన తెలిపారు.

## టొయోటా కిర్లోస్కర్ మోటర్ నుంచి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్




**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతదేశంలో తమ బలమైన, పూర్తి శ్రేణి వైవిధ్యమైన ఎస్యూవీ లైనప్‌కు డైనమిక్ జోడింపుగా పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ విడుదల చేసింది. ఎ-ఎస్యూవీ విభాగంలోకి కంపెనీ రీఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉంది. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0లీ టర్బో, 1.2లీ పెట్రోల్, ఈ-సీఎన్జీ ఎంపికల్లో అందుబాటులో ఉంది. 1.0లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌లో అందుబాటులో ఉంది. తద్వారా పవర్, పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్‌లకు వైవిధ్యమైన ఎంపికను అంది స్తుంది. 1.2లీ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్‌లో వస్తుంది, 1.2లీ ఈ-సీఎన్జీ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుంది.

# వైకుంఠుడు చూపిన మార్గంలోనే పయనిస్తా - మాజీ మంత్రి డొక్కా



తుళ్లూరు మేజర్ న్యూస్ : దేవదేవుడు మహిమాన్వి తుడు రాజధాని అమరావతిలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి చూపిన మార్గంలోని పయని స్తానని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ప్రతి శనివారం గుంటూరు పార్లమెంటరీ వైసిపి అధ్యక్షుడు మాజీ మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆలయానికి వచ్చి దేవదేవుడైన వెంకటేశ్వర స్వామిని ఆరాధిస్తారు, కొలుస్తారు .దానిలో భాగంగా శనివారం వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేక రులతో మాట్లాడుతూ ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తుల కు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అధికారులతో మాట్లా డినట్లు వివరించారు. 5000 మందికి పైగా అన్నదానాన్ని ఏర్పాట్లు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు అమరావ తిలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి ఎంతో మహిమాన్వితుడని రాష్ట్రంలో ఉన్న భక్తకోటి ఆయనను దర్శించుకుని కరుణాకటాక్షాలు పొందాలని సూచించారు. అంతేకాకుండా ఉగాది పండుగ సందర్భంగా భక్తులకు అన్ని విధాలుగా ఎటువంటి సమస్యలు లేకుండా ఏర్పాటు చేస్తు న్నట్లు ఆలయ నిర్వాహకులతో మాట్లాడమని అన్నారు .అన్నదాన కార్యక్రమంకు ఆర్థిక స్తోమత కలిగిన భక్తులు సహాయ సహకారాలు అందిం చాలని విజ్ఞప్తి చేశారు. ఆయన అనుగ్రహిస్తే సకల సౌభాగ్యాలు లభిస్తాయని తెలిపారు ప్రస్తుత రాజకీయాలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఏ మార్గంలో పయనించాలని సూచిస్తే అదే మార్గంలో నడుస్తానని నర్మగర్భంగా సమాధానమిచ ్చారు .పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొంటు న్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నేతలు భోగినేని అప్పారావు, నాయుడు నాగేశ్వరరావు, మాదల వెంగల్ రెడ్డి జమ్మల శ్రీనివాసరావు, గంజి మాల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



పెదకాకాని మేజర్ న్యూస్ :మహిళలు అన్ని రంగాలలో రాణించి ముందు వరుసలో ఉండాలని భవాని మహిళా మండలి ట్రస్ట్ చైర్మన్ పాముల పాటి పద్మావతి పేర్కొన్నారు శనివారం మండల కేంద్రమైన పెదకాకానిలో భవాని మహిళా మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సర్టిఫికెట్ల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించే వరకు మహిళలు విద్యతో పాటు అని రంగాలలో ముందుండాలని కోరారు భవాని మహిళా మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళ అభ్యుదయం కోసం మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మహిళలకు టైలరింగ్ కంప్యూ టర్ అల్లికలు వంటి కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం మహిళలు ఆత్మ ధైర్యంగా జీవించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు పెదకాకాని మండల పరిధిలోని మహిళలకు అన్ని విధాలుగా భరోసా కల్పించడం కోసం మహిళల్లో చైతన్య నింపడం కోసం భవాని మహిళా మండలి ఎల్లప్పుడు ముందుంటుందని ఆమె అన్నారు సామాజిక సేవా కార్య కర్త అయిన నాగండ్ల సామ్రాజ్యం స్థాపించిన భవాని మహిళా మండలి పలు సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తుందని ఆమె అన్నారు

# మాచర్ల నారాయణ స్కూల్‌లో ఫీజు బ్యాలెన్స్ ఉన్నదని పరీక్ష రాయనివ్వని యాజమాన్యం




మాచర్ల మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని రామ టాకీస్ థియేటర్ పక్కన ఉన్న నారాయణ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ఎం. హెప్సిబాకు చివరిఫీజు బకాయి ఉందని ఫైనల్ ఎగ్జామ్స్ శనివారం ప్రారంభం కాగా ఆ పరీక్షకు సదరు విద్యార్థినిని రాయనివ్వకుం డా పాఠశాల యాజమ ాన్యం దూరంగా ఉంచారు. తోటి విద్యార్థు లందరూ. పరీక్షలు రాస్తున్నప్పటికీ మమ్ములను ఒక గదిలో కూర్చో బెట్టి బుక్స్ తీసుకొని చదువుకోండి అని చెప్పి మాకు మాత్రం పరీక్ష పెట్టలేదన్నారు. దీంతో హెప్సిబా తనకు పరీక్ష పెట్టలేదని పేరెంట్స్ కు చెప్పడంతో మూడు రోజుల క్రితమే పాఠశాల నుండి ఫీజు కట్టాలని ఫోన్ చేసి చెప్పడంతో వెళ్లి కట్టానని మరో ఐదు వేల రూపాయలు మాత్రమే కట్టవలసి ఉందన్నారు .ఇంత మాత్రానికే విద్యార్థులను పరీక్ష రాయనివ ్వకుండా ఉండటం బాధాకరమన్నారు. వేలకు వేలు ఫీజులు కట్టి పిల్లల్ని కష్టపడి చదివించుకుంటు న్నప్పటికీ చివరలో పరీక్షలు రాయనివ్వకుం డా ఇలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని తల్లిదండ్రులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. అం దరు విద్యార్థులను పరీక్ష రాయించి ఫీజు బకాయి ఉందనే కారణంతో పరీక్ష రాయనివ్వక పోవడంతో విద్యార్థులు ఆత్మ నూన్యతకు గురయ్యే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నిబంధనలను తుంగలో తొక్కి మూడవ తరగతికి రూ.23000 ఫీజు వసూలు చేస్తూ పేద తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రార్ధనా మందిర ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి



మేజర్ న్యూస్ -దుర్గి: దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాదించు వారు ఆత్మతోను సత్యంతోను జీవంతోను ఆరాదించాలని మాచర్ల శాసనసభ్యులు ,ప్ర భుత్వ విఫ్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అన్నారుదుర్గి మండలం ధర్మవరం గ్రామంలో రజక బజారులో నూతనం గా నిర్మించిన మెస్సియా ప్రార్ధనా మందిర ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమానికి బ్రదర్ గుళ్ళపల్లి వీరస్వామి సారధ్యం వహించారు. వీరస్వామి మాట్లాడుతూ లోక పాపములను మోసుకొని పోవు దేవుని గొర్రె పిల్ల యేసేనని ప్రతి ఒక్కరూ నమ్మి ఆయన చూపించిన ప్రేమ,దయ ,కరుణ మార్గం లో పయనించాలని హితవు పలికా రు. అంతే కాదు ప్రతి క్రైస్తవ కుటుంబ సభ్యులు ప్రార్ధనా శక్తి కలిగి జీవించాల న్నారు. తొలుత ఎమ్మె ల్యేపిఆర్కే ను క్రైస్తవ సోదరులు వైసిపి నాయకులు సాద రంగా స్వాగతించారు. ప్రతిష్టా మహోత్సవం కార్య క్రమం అనంతరం అతిధులకు ఘనస న్మానం జరిగింది.క్రైస్తవ సోదరు లు ఈకార్యక్ర మంలో పాల్గొని ప్రతి ష్టామహోత్స వంను విజయవంతం గావించారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు జాతీయ రహదారి అంకిరెడ్డిపాలెం సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసరావు పేటకు చెందిన ఆటో డ్రైవర్ చేరెడ్డి జగన్మోహనరావు (61) మృతి చెందాడు. జాతీయ రహదారి ప్రక్కన పూల బస్తాలను తరలించే క్రమంలో ఇతను ఆటో దిగి ఫోన్ మాట్లాడుతున్నాడు. అదే సమయంలో చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వస్తున్న లారీ కంటైనర్ అదుపుతప్పి అతని ఢీకొంది. సంఘటనలో అక్కడే మృతి చెందాడు. నల్లపాడు స్టేషన్ ఎస్.ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమరావతి పెన్షన్ కష్టాలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు అందించే అమరావతి పెన్షన్ను అందించేందుకు అధికారులు సిద్ధం చేశారు పంచాయతీ కార్యాలయాల వద్ద అమరావతి పెన్షన్ అందజే స్తామని తెలియజేశారు ప్రతి ఒక్కరు పది గంటలకల్లా పంచాయతీ కార్యాల యం వద్దకు చేరుకొని అమరావతి పెన్షన్ తీసుకోవాలని అన్నారు శనివారం ఒక్కరోజు మాత్రమే అమరావతి పెన్షన్ ఇస్తామని అధికారులు చెప్పటంతో పెద్ద ఎత్తున అమరావతి లబ్ధిదారులు అక్కడికి చేరుకున్నారు అయితే 12 గంటల వరకు నగదు జమ కావటంతో అమరావతి నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు ఆందోళనకు దిగారు ఒకపక్క ఎండ వేడిమిని తట్టుకోలేక ఎప్పుడు ఎప్పుడు అమరావతి పెన్షన్ అందిస్తారు తెలియక అధికారులపై లబ్ధిదారులు అసహన వ్యక్తం చేశారు 12 తర్వాత నగదు బ్యాంకు నుండి నుండి రిలీజ్ కావడంతో అమరావతిలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

# కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన వైసీపీ : టీడీపీ నాయకులు



మాచర్ల, మేజర్ న్యూస్: కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు అన్నారు. మాచర్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షుడు కొమెరా దుర్గారావు, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అన్వర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ లో డైరెక్టర్లను చైర్మన్ ను నియమిచ్చి కనీసం వారికి కుర్చీ కూడా కేటాయించలేదని అన్నారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎన్ని రూపాయలు రుణాలు మంజూరు చేశారని ప్రశ్నించారు. టిడిపి హయాంలో కార్పొరేషన్ ద్వారా యువత ఆర్థికంగా బలోపేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కార్పొరేషన్లకు సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి షేక్ అన్వర్, యునుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు,లాలా కృష్ణ, బాలశివిరి, పాపమ్మ, పచ్చిపాల అనురాధ, సంబోజు వేణు,కోమటి వీరు, భీమవరపు శ్రీనివాసరావు, కొమెర అనంతరాములు, షేక్ మౌలాలి, మంజుల వెంకటేశ్వర్లు,కొమెర శివ, బాదం భాయ్, దెరంగుల చెన్నకేశవులు, మంజుల అంజి,పుర్రు కొండ, తిక్క కొండలు, గంగుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## మా హయాంలోనే నందిగామ అభివృద్ధి

### ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



**నందిగామ, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:** పట్టణంలోని 6 వార్డు సిద్ధార్థ నగర్ లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది. నంది గామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### యువత గొడవలకు వెళ్లి తమ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు : ఏసీపీ రవికిరణ్



**వత్సవాయి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** భీమవరం గ్రామంలో పోలీస్ అధికారులు గ్రామస్తులకు ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో గొడవలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో గట్టి నిఘా ఏర్పాటు చేశామని ఎవరైనా గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత సంయమనం పాటించాలని గొడవలకు వెళ్లి మీ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకుందామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సీఐ జానకిరామ్, వత్సవాయి ఎస్సై అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్వో పి.సంపత్ కుమార్ వివిధ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ, మూలపాడు, త్రిలోచనపురం, తుమ్మలపాలెం, గుంటుపల్లి గ్రామాల్లోని 16 పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. శనివారం మైలవరం మండలం వెల్వడం గ్రామంలోని ఆరు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. మైలవరం మండలంలోని మొరుసుమిల్లి అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్‌పోస్టును కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని, స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేయడం జరుగుతోందని.. ఇందులో భాగంగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సందర్శించి.. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా చర్యలు, వెబ్‌క్యాస్టింగ్ తదితరాలపై మార్గనిర్దేశనం చేస్తున్నట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘాను పటిష్టం చేయడం జరిగిందని.. నగదు, మద్యం, గంజాయి తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.



# జగన్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరికలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో టిడిపి జనసేన పార్టీల నుండి భారీగా చేరికలు జరుగుతున్నాయని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని కోడూరు మండల పరిధిలో నక్క వానిదారికి చెందిన 8 కుటుంబాలు కు చెందిన వారు పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండవాలను ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావుతో కలిసి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమంతోని టిడిపి జనసేన పార్టీల నుండి నియోజకవర్గంలోని పలువురు నేతలు వైసీపీలో చేరుతున్నారు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన స్వర్ణ యుగాన్ని గుర్తుచేసినదని రానున్న ఎన్నికలలో మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్రావు అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా నాకు రెండు ఓట్లు వేసి జగన్మోహన్ రెడ్డిని బలపరిచి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ కోడూరు జడ్పీటీసీలు చింతలపూడి లక్ష్మీనారాయణ యాదవ రెడ్డి సత్యనారాయణ కోడూరు మండల పార్టీ అధ్యక్షులు పరిచే మాధవరావు దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు అవనిగడ్డ కోడూరు మండలాలకి చెందిన వైసీపీ నేతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరాచక పాలనను అంతమొందించాలి



### మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలనను అంత మొందించేందుకు ప్రతి ఒక్కరు కదలి రావాలని పెడన మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ జనసేన, తెలుగు దేశం, బీజేపీ ల కూటమి అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేరు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో శనివారం బుద్ధప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అక్రమాలపై గత ఐదేళ్లుగా పోరాడుతూ, తెలుగు భాషా సాంస్కృతిక వికాసానికి నిరంతరం కృషి చేస్తూ అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మండలి బుద్ధప్రసాద్‌ని కూటమి అభ్యర్థిగా ప్రకటించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ కూడా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుద్ధప్రసాద్ ని, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా బాలశౌరి ని గెలిపించుకోవాలని కోరారు. ఆయనతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



## ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండలికి వినతిపత్రం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పశుసంవర్ధక శాఖలో 24 సంవత్సరాలుగా గోపాల మిత్రలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కి నియోజకవర్గ గోపాల మిత్రలు వినతిపత్రం అందించారు. బుద్ధప్రసాద్‌కి తమ సమస్యలను తెలిపి, జనసేన, తెలుగుదేశం, బీజేపీ ల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 24 గంటలు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నామని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థలో ఏహెచ్ఏలను ఏర్పాటుచేసి తమను ఆర్థికంగా కుంటుపరిచిందని వాపోయారు. గోపాల మిత్ర వ్యవస్థను పూర్తిగా రద్దుచేసే ఆలోచనలో వైసీపీ ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బి.వి నాంచారయ్య, గంజాల వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏసుబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 6,7,8 క్లైమ్ ఫారాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న 3,078 దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా పోలీసు అధికారులతో క్లెయిముల పరిష్కారం, ఎంసిసి నివేదికలు, ఫిర్యాదుల పరిష్కారం, ఎం సి సి ఉల్లంఘనలపై కేసులు, సి- విజిల్, పోలింగ్ కేంద్రాలు, చెక్పోస్టులు అక్రమ నగదు,మధ్యము రవాణా నియంత్రణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గత వీడియో కాన్ఫరెన్స్ నుండి ఇప్పటివరకు 4,309 క్లెయిము ఫారాలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కి సంబంధించి అన్ని రకాల రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు సీఈఓ కు పంపుతున్నామన్నారు. పట్టుకున్న నగదు 1,37,45,359 రూపాయలకు సంబంధించి ఇప్పటివరకు 79 కేసులకు గాను 21 కేసులు పరిష్కరించామని 43 కేసులు తదుపరి విచారణలో ఉన్నాయని, 15 కేసులు పరిశీలన నిమిత్తం పెండింగ్లో ఉన్నాయని వివరించారు. అన్ని కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు 17 మంది వాలంటీర్లను, 6 మంది కాంట్రాక్టు ఉద్యోగులను, తొలగించామని, ఒక రెగ్యులర్ ఉద్యోగిని సస్పెండ్ చేశామని ముగ్గురు రాజకీయ నాయకులపై ఎఫ్ ఐ ఆర్‌లు నమోదు చేశామన్నారు. ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ విధానం ద్వారా జిల్లాలో 1.78 కోట్ల రూపాయల నగదు, మద్యం, డ్రగ్స్ వస్తు సామాగ్రిని పట్టుకుని సీజ్ చేశామన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో ఆస్తులపై ఉన్న గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు 24,291 తొలగించామని, అలాగే ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి 8,721 గోడ రాతలు, గోడ పత్రాలు, బ్యానర్లు కనపడకుండా ముసుగు వేయడం గాని లేదా తొలగించడం గాని చేసామన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు నగదు మధ్యము తదితరాలకు సంబంధించి 223 ఎఫ్ఐఆర్లు నమోదు చేశామని, ఎం సి సి ఉల్లంఘన కింద 6 కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 3 కంపెనీల సిఎపిఫ్ బలగాలు వచ్చాయని ఇంకను 12 కేంద్ర బలగాలు అవసరం ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు ఏఎస్పి జి వెంకటేశ్వరరావు రిటర్నింగ్ అధికారులు మీ వెంకటరమణ డి రాజు, ఎం వాణి, పి పద్మావతి, శ్రీదేవి, బాలసుబ్రమణ్యం పలువురు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## 21న విమాన శిఖరంలు జీవ ధ్వజ దివ్య ప్రతిష్ఠా మహోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 21 వ తేది ఆదివారం శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థాన ఆవరణలో గల గీతామందిరంలో నూతనంగా నిర్మించిన విమాన శిఖరంలు జీవ ధ్వజ దివ్య ప్రతిష్ఠా మహోత్సవాలు వైకాసానా ఆగమ శాస్త్ర ప్రకారం నల్లూరి దాశరథీ శ్రీనివాసాదీక్షితులు బ్రహ్మత్వంలో అత్యంత వైభవోపేతంగా ప్రతిష్ఠా మహోత్సవం జరుగుతున్నట్లు గీతా మందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబు, కార్యదర్శి భోగాది రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 19 వ తేది శుక్రవారం నుండి నిర్వహించనున్న కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సంక్షేమ కార్యక్రమాలతో కూడిన వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి



**గన్నవరం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** ఎగుమతి దిగుమతులు వలన స్థానిక, రాష్ట్ర సంస్థలకు వేల కో ట్ల రూపాయల ఆదాయం సమకూరుస్తున్న హమాలీల కు పని భద్రత, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన వెల్ఫేరు పోటీలు ఏర్పాటు చేయాలని సిఐటియు కృష్ణా జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. శనివారం శ్రీనివాస హేచరీ ఫీడ్ మిక్స్ ప్లాంట్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆత్కూరు సర్వసభ సమావేశం నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పని భద్రత లేదని, కార్మికులకు ప్రమాదానికి గురైతే కార్మికుడి జీవితం అగమ్య గోచరమని, వేల కోట్ల రూపాయలు ఎగుమతులు దిగుమతులు వల్ల ఆదాయం సమకూ రుస్తున్న వారికి పని భద్రత, గుర్తింపు కార్డులు, ప్రమా ద భీమ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే సంఘం సిఐటియు సంఘం అని అన్నారు. కార్మికులు సంఘం ఏర్పాటు వలన సమస్యలు సాధన కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. సిఐటియు కార్యదర్శి రామరాజు మాట్లాడు తూ హమాలీ కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం సిఐటియూ పాటుపడుతుందని, సంఘం ఏర్పాటు చేసుకొని మీ సమస్యలు పరిష్కారం కోసం కలిసి పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం అనం తరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జి. రామరాజు, గౌరవ అధ్యక్షులు ఎం.ధర్మారావు అధ్య క్షులు జి.బాబురావు, ఉపాధ్యక్షులు జె.రాజ్ కుమార్ కార్యదర్శి కె.ప్రదీప్, సహాయ కార్యదర్శి పి. ప్రతాప్ కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.



## 39వ వారం కొనసాగిన అన్నసంతర్పణ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 39 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పెరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 39 వ శనివారం యలవర్తి నారాయణరావు, శారద దంపతులు కుమార్తె కావ్య, అల్లుడు యువరాజ్‌ల పేరుమీదుగా అన్నదానం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదివాడ కుటుంబరావుతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

## కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి



**నందిగామ, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:** పట్టణ శివారు అనాసాగరంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య జోరుగా ప్రచారం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు.పట్టణంలో వైసీపీ పాలనలో అవినీతి తప్ప మరేం అభివృద్ధి లేదు.వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుంది. అధికారంలోకి రాగానే నారా చంద్రబాబునాయుడు 4,000 రూపాయలు పెన్షన్ ఇస్తారు.జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో గెలుపు కోసం చేయని అసత్య ప్రచారాలు లేవు.రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బిజెపి కూటమిని గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3వేలు నిరుద్యోగ భృతి



**గన్నవరం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రతినెల రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు గన్నవరం నియోజకవర్గ టీడీపీ, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. గన్నవరం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త వెంకట్రావు చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమైందని, పారిశ్రామిక రంగం వెనుకబడటంతో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పారిశ్రామిక రంగం ఊపందుకుందని అప్పట్లో నిరుద్యోగ సమస్య అంతగా లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా పాలన సాగేదని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త వెంకట్రావు కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జ్ఞానేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరావు, టౌన్ అధ్యక్షుడు జస్తి శ్రీధర్, రాష్ట్ర నాయకులు దొంతు చిన్న, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మెడేపల్లి రామ, మండవ రమ్యకృష్ణ, దేవినేని సులోచన, మండవ లక్ష్మి, చిక్కవరపు నాగమణి, గూడపాటి తులసి మోహన్, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని, ఆరవపల్లి బొసు, కంచర్ల సూర్య, షేక్ రఫీ కంబంపాటి బాల నరేష్, బీజేపీ నాయకురాలు కానూరి శేషు మాధవి, జనసేన నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రచ్చబండలో గ్రామ సమస్యలను తెలుసుకున్న నారా లోకేష్



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని రే వేంద్రపాడు గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రచ్చబండలో పాల్గొన్నారు .రచ్చబండ కార్యక్రమానికి వచ్చిన లోకేషను పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. మహిళలు తిలకాలను దిద్ది హారతులు పట్టారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ముఖ్యంగా గ్రామంలో రోడ్లు ,డ్రైనేజీ సచివాలయం ఏర్పాటు కమ్యూనిటీ హాలు నిర్మాణం ఇండ్ల స్థల పట్టాలు తదితర అంచాలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు .ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అధికారంలో లేనప్పటికీ తన సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నానన్నారు . మంగళగిరి నీఅభివృద్ధి చేయ డమే. ధ్యేయంగా పనిచేస్తున్నానని లోకేష్ అన్నారు. గత పది సంవత్సరా లు గా రెండు కుటుంబాలే నియోజకవర్గం లో అధికారంలో ఉంటూ అభివృద్ధి చేయలేదని సమస్యలను గాలికి వదిలేసారని లోకేష్ దుయ్యబట్టారు . స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డిని నియోజకవర్గ ప్రజలు రెండు పర్యాయలు గెలిపించా రని కానీ నామమాత్రం కూడా నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని రోడ్ల దుస్థితిని గాలికి వదిలేసారు అన్నారు . రేవేంద్రపాడు బ్రిడ్జి పై దృష్టి పెట్టలేదని పెదవుడ్లపూడి హై లెవెల్ ఛానల్ ఊసే లేదని అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు నుపట్టించుకోలేదని డ్రైనేజీని గాలికి వదిలేసారని అభివృద్ధి అంటూ ప్రజలను ఊరించడం తప్పక నియోజకవర్గానికి చేసిన సేవలు ఏమీ లేవని లోకేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, నందం అబద్దయ్య ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపు లేటి శ్రీనివాసరావు ,వాసిరెడ్డి శ్రీనివాసరావు, పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ , గద్దె వాసు, కొరటాల సురేష్, యే మినేని కోటేశ్వరరావు, కే. జస్వంత్ . కే సంనేని వాసు బాబు, రవి ,అశోక్, వల్లూరు నరసింహారావు, మధుబాబు యేళ్ల జయలక్ష్మి, ఇంటూరు శ్రీనివాసరావు, తిరుపతి మణికంఠ, శివయ్య, పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు అండగా ఉందాం



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : పేదల అభివృద్దే ధ్యేయంగా, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన జగనన్నకు అండగా ఉందామని మహిళా నాయకురాలు అంబటి విజయలక్ష్మి అన్నారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళ నేతలతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లా డుతూ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే ఇంటి వద్దకు పాలన, ఇంటింటా సంక్షేమం కొనసాగుతాయన్నారు. ప్రజలు జగన్ వైపే ఉన్నారని, వారు డిసైడ్ అయ్యారని వివరించారు. వాలంటీర్ల వ్యవస్థను కూట మి నేతలు అంతా కలిసి కక్షపూరితంగా వ్యవహరించడం దారుణ మన్నారు .వారి కక్ష సాధింపులతోనే వృద్ధులు ఇబ్బంది పడ్డారని వివరించారు. మీ కుటు ంబానికి మేలు జరిగితేనే సత్తెనపల్లి నియోజకవర్గంలో అంబటి రాంబాబును, నరసరావుపేట పార్లమెంటుకు అనిల్ కుమార్ యాదవ్ నుగెలి పించి జగనన్నకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అరుగుల మీద కూర్చున్న వృద్ధులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు, పింఛన్లు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల వ్యవస్థ లేకపోవడంతో పింఛన్ కు ఏ విధంగా ఇబ్బంది పడ్డారో వృద్ధులు కన్నీటి పర్యంతమై వివరిస్తుండగా విజయ ఓదార్చారు. రానున్నది జగనన్న ప్రభుత్వమేనని, మీ ఇంటికే మళ్ళీ వాలంటీర్లు పెన్షన్ తీసుకొచ్చి వస్తారని వివరించి ధైర్యం ఇచ్చారు. కార్యక్ర మంలో అంబటి రాంబాబు తనయ మనోజ్ఞ , పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షు రాలు డాక్టర్ గీతాహసంతి, పలువురు మహిళా కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వార్డు నాయకులు వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

# సత్తెనపల్లి "ప్రజాగళం" సభకు భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలో "ప్రజా గళం" కార్యక్ర మములో బాగంగా శనివారం తాలూక సెంటర్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొని అద్భుతమైన ప్రసంగాన్ని అందించే వేదిక పసుపు జెండాలతో కార్యకర్తలు, అభిమానులతో నిండిపోయింది. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి, పెదకూరపాడు, గుర జాల, నరసరావుపేట తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పసుపు జెండాలను చేతబూని జై చంద్రన్న... జై జై చంద్రన్న... అంటూ నినాదాలు చేసుకుంటూ సభా వేదిక వద్దకు వచ్చారు. రాత్రి 7 గంటలకు క్రోసూ రులో సభ ముగించుకొని బయలుదేరిన చంద్రబా బు నాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు రహదారులు వెంట బారులు తీరి ఉన్నారు. క్రోసూర్ నుంచి సత్తెనపల్లి వరకు దాదా పు 18 కిలోమీటర్లు దూరం వరకు కార్యకర్తలు చంద్రబాబు వెంట ర్యాలీలో ద్విచక్ర వాహనాలు, జీపులు, కార్లు వందల సం ఖ్యలో వెళ్లాయి. ఈ 18 కిలోమీ టర్లు రోడ్ షో నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ప్రజా గళానికి తరలిరావడం విశేషం. చంద్రబాబు రాకతో సత్తెన పల్లి పట్టణం పసుపు మయ మైయింది. ఇదిలా ఉం డగా సత్తెనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు భోజనశాలలు ఏర్పాటు చేశారు. రాజుపాలెం, ము ప్పాళ్ళ, నకరికల్లు మండ లాల నుంచి వచ్చిన కార్యక ర్తలకు స్థానిక చెక్కపోస్టు వద్ద ఉన్న ఈద్గాలో భోజనాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సత్తెనపల్లి పట్టణం, రూరల్ ప్రాంతాలకు చెందిన వారికి శరభయ్య గ్రౌండ్లో ఏర్పాటు చేశారు. కాగా ముఖ్య అతిథులకు పార్టీ కార్యాలయం వద్ద, వెంకటేశ్వర గ్రాండ్ వద్ద ఏర్పాటు చేశారు. గత ఏడాది మే నెలలో సత్తెన పల్లికి విచ్చేసిన చం ద్రబాబు నాయుడు, మరలా ఇప్పుడు "ప్రజాగళం" పేరుతో నిర్వహిస్తున్న సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించడం విశేషం. నారా చంద్రబా బునాయుడు, పార్టీ ముఖ్య నేతలకు సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అపూర్వ స్వాగతం పలికారు. మొత్తం మీద సత్తెనపల్లి తాలూకా సెంటర్లో నిర్వహించిన ప్రజాగలం కార్యక్రమం పూర్తి విజయవంతమైంది. పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎల్లినేడి లక్ష్మి తులసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 250 మంది మహిళలు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉన్న ప్ల కార్డులను, జెండాలను చేతబూని ప్రజాగళం సభా వేదిక వద్దకు తరలివచ్చారు.

**పణిదం గ్రామం నుండి భారీ ర్యాలీ.**

మండల పరిధిలోని పణిదం గ్రామంలో మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సత్తెనపల్లి లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ల ఉమ్మడి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభ,రోడ్ షో కు వందలా సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, బైకులు, వివిధ వాహనాలలో బయలుదేరి వెళ్లారు. ఆయా వాహనాలకు మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నిమ్మగడ్డ పూర్ణయ్యలు జెండాను ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ పణిదం గ్రామం నుండి సత్తెనపల్లి తాలూకా సెంటర్లలో వున్న సభా ప్రాంగణం వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు మద్దతుగా నినాదాలు చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు.

# మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : అమరావతిః దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి, అన్ని విధాల ఆదుకుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులతో యువనేత ముఖా ముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్రలో మాజీ సైనిక ఉద్యో గులు పడుతున్న కష్టాలు స్వయంగా గమనించా. నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు సెక్యూరిటీ విభాగంలో మన రాష్ట్రానికి చెందినవారే ఎక్కువగా ఉన్నారు. దేశరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసిన మాజీ సైనికులను అన్నివిధాల ఆదుకుంటాం. మాజీ సైనిక ఉద్యోగులు క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శ నం. మంగళగిరి అభివృద్ధిలో ఎక్స్ సర్వీస్ మెన్ కీలక బాధ్యతలు వహించాలని లోకేష్ కోరారు.

**యువనేత దృష్టికి మాజీ సైనికుల సమస్యలు**

మాజీ సైనిక ఉద్యోగులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి వస్తూ... మాజీ సైనిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాల ని కోరారు. మాజీ సైనిక ఉద్యోగులకు హక్కుగా



ఇవ్వాల్సిన 175 గజాల ఇంటి స్థలం కేటాయింపు అమలుకావడం లేదన్నారు. ఇళ్ల స్థలాలు కేటా యించడంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సైనిక కాలనీలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో మాజీ సైనిక ఉద్యోగులకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికులకు ఇచ్చే భూమి విషయంలో మూడేళ్ల నిబంధన సడలించాలని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. చనిపోయిన మాజీ సైనికుల కుటుంబానికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాల న్నారు. ఉద్యోగాల్లో వయస్సు పరిమితిని పెంచాలని కోరారు. పొరుగు రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్ర మాలను అధ్యయనం చేసి మాజీ సైనికులను ఆదుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

**పన్నుల భారం తగ్గించి వ్యాపారులకు అండగా ఉంటాం**

జగన్ పాలనలో పన్నుల భారంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెంచిన పన్నులను తగ్గిస్తామని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండల పరిషత్ కాంప్లెక్స్ లీజు దారులు యువ నేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కాంప్లెక్స్‌లో 40 ఏళ్లుగా దుకాణాలు నిర్వహిస్తున్నా మని, తమ లీజును కొనసాగించాల ని విజ్ఞప్తి చేశారు. 58 షాపుల్లో 24 షాపులు మాత్రమే కార్యకలాపాలు కొనసాగిస్తున్నా యన్నారు. తమపై పన్నుల భారం తగ్గించాలని కోరారు. కాంప్లెక్స్ లీజుదారులు భయపడాల్సిన పనిలేదని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలరించిన స్వరకల్పన అవధానము




గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటే శ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేది కపై శనివారం జరిగిన స్వరక ల్పన అవధానం ప్రేక్షకులను ఆకట్టు కుంది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అవధానిగా ప్రముఖ సం గీత విద్వాంసులు స్వర వీణాపాణి నిర్వహించగా పృచ్ఛకులుగా ప్రముఖ సాహితీవేత్తలు గోళ్ళ నారాయణరావు, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ వెన్నా వల్లభరావు, డాక్టర్ ఉమా సాంబశివరావు, డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, డాక్టర్ అంచె విజయలక్ష్మి, పెద్ది సాంబశివరావు లు పాల్గొన్నారు. పృచ్ఛకులు ఇచ్చిన రచనలకు అప్పటికప్పుడు రాగాలను స్వరపరచి శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. తబలాపై పి. బాలాజి వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా సాహితీవేత్తలను, అవధానిని ఘనంగా సత్కరించారు.

# పెదకూరపాడు లో ఐటి పార్క్ తెస్తాను: చంద్రబాబు నాయుడు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెద్ద పోరపాటు నియోజకవర్గంలోని కోసూరు మండల కేంద్రంలో విశేష జనావాహిని మధ్య ప్రజాగళం సభ నిర్వహించారు. ప్రజా గలం సభకు నియోజకవర్గంలోని ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం విశేషం. పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు ప్రమాణపాఠి శ్రీధర్ సభకు అధ్యక్షుగా వాయించగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెదేపా జనసేన భాజాప ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాకళన సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రములో యువత కు జాబ్ రావాలంటే సైకిల్ కీ ఓటు వెయ్యాలి అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు సంవత్సరం కు 4 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగ భృతికి 3 వేలు ఇస్తామనీ హామీ ఇచ్చారు. పెదకూరపాడులో ఐటి పార్క్ తెస్తామని స్కిల్ డెవలప్ కింద ఉద్యోగాలు ఇప్పిసామని పేర్కొన్నారు. అందరు కలిసి పని చేయాలని చెప్పిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం బిజెపి జనసేన కలిగిందని పేర్కొన్నా రు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లింలను గౌరవిస్తూ టోపీ ధరించి నమాజు చేశారు. తెలుగుదేశం పార్టీలో ముస్లింలకు పెద్దపీట వేసాం అన్నారు.సంపద సృష్టించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ప్రతి అడ బిడ్డ కు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు 1500 వందలు ఇస్తామన్నారు. ప్రతి మహిళకు 3 సిలిండర్లు ఫ్రీ మహిళల కు బస్ ఫ్రీ నేనే డ్రైవర్ అని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ట్యాప్ వేసి మంచి నీరు అందిస్తామన్నారు. పెన్షన్ లో సియం శవ రాజకీయాలు చేసాడని ఆరోపించారు. సచివాలయం ఉద్యోగస్తులతో పెన్షన్ లను ఇంటి వద్దకే అందిస్తాం అన్నారు.ఏప్రిల్ నుండే పెంచేనా పెన్షన్ లను అందిస్తామని చెప్పారు. %వీతీజూం% కు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం మాదిగలను ఆదుకుంటాం అన్నారు. ఇసుకాసురుడు ఎమ్మెల్యే శంకర్రావు 300 ఇంటి స్థలాల్లో ఎక్కువ రేటుకు అమ్మడం తెలంగాణ మద్యం డోర్ లేవరీ చేస్తున్నాడని ఆరోపించారు. తమ్ముల జోలికి వస్తే భవిష్యత్తు లో వడ్డీకి వడ్డీ ఇస్తాను... తమాషా లు వద్దు చండశాసుడ్ని అని హెచ్చరించారు. నంబూరు శంకర్రావు ను తెలుగుదేశం పార్టీలోకీ చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు.కొమ్మలాపాటికి ఎమ్మెల్సి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెదేపా భాజపా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోనెపూడి గ్రామంలో యాదవులందరూ టీడీపీ వైపే

నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట మండలం గోనెపూడి గ్రామంలో యాదవులంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారని యాదవ సాధికార సమితి సభ్యుడు కడియం కోటి సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనిల్ కుమార్ యాదవ్ ఎంపరాల నాగయ్య ఇంట్లో కూర్చుని అతని ఇంట్లో లేకపోయినా అతని కోసం వేచి చూసి అతను వచ్చాక బలవంతంగా వైసీపీ కండువా మెడలో వేశారన్నారు. కండువాలు బలవంతంగా మెడలో వేసినంత మాత్రాన యాదవులు లొంగిపోరన్నారు. ఎంపరాల నాగయ్య మళ్లీ చదలవాడ అరవింద బాబు,లావు శ్రీ కృష్ణదేవరాయల సమక్షంలో గౌరవంగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పించుకున్నారని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేటకు చేసింది ఏమీ లేదని అనిల్ నెల్లూరులో పనికిరాని చెత్తని ప్రజలు అసహ్యించుకుంటే నరసరావుపేట వచ్చి పడ్డారని ఎద్దేవా చేశారు.పల్నాడు ప్రజల కోసం నువ్వు ఏమి సాధించావని మీసాలు మెలేస్తున్నావో,ఏమి సాధించావని తొడలు కొడుతున్నావో నరసరావుపేట



ప్రజలకు చెప్పాలన్నారు.భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఇస్తే భారీ నోటి పారుదల శాఖ మంత్రిగా పేరు తెచ్చుకొని యాదవుల పరువు రాష్ట్ర వ్యాప్తంగా తీశావని కోటి సుబ్బారావు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయంలో కోడెల శివప్రసాదరావు,నారా చంద్రబాబు నాయుడు హరిచంద్రపురం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ను ప్రారంభించి భూసేకరణ పనులు పూర్తి చేస్తే భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్న అనిల్ కుమార్ యాదవ్ ఆ పనులు నిలిపివేసి పల్నాడు భూములను ఎడారి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రామచంద్రపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి ఉన్నట్లయితే గోదావరి నీళ్లతో పల్నాడు సస్యశ్యామలమై ఉండేదన్నారు.పోలవరం ఎంత పూర్తి చేసావంటే అసెంబ్లీలో వెకిలిగా మాట్లాడి యాదవ జాతి పరువు తీసాడన్నారు.జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడిగా ఉన్న కోటి సుబ్బారావు అనిల్ కుమార్ యాదవ్ యాదవ సామాజిక వర్గాన్ని వైసీపీలో చేర్చడానికి ఎక్కడ వేలు పెడితే అక్కడ అనిల్ కుమార్ యాదవ్ అసమర్థ తను యాదవు లకు తెలియజేసి అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నా లను విఫలం చేస్తానన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా పల్నాడు ప్రజలకు అనిల్ చేసిం దేమీ లేదని అనిల్ కుమార్ ఓటమికి యాదవులంతా కలిసిక ట్టుగా కసిగా పని చేసి ఓడించాలని పిలుపునిచ్చారు.నరసరావుపేటలో ఓడిపోతే శాశ్వత రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న అనిల్ కుమార్ యాదవ్ మాటకు కట్టుబడి ఉండాలన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం



పొన్నూరు మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని పొన్నూరు అసెంబ్లీ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు జరుగుతున్న ప్రచారంలో భాగంగావైఎస్ఆర్సిపి పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.పొన్నూరు పట్టణంలోని 18,19 వార్డులలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పొన్నూరు నియోజకవర్గ వైస్సార్సీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. వార్డులోని ప్రజలు పూలమాలలు పూలవర్షం హారతులతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తూ తిరిగి ఆయన్ను ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ వారితో మమేకమై ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన రాష్ట్రంలో తిరిగి రావాలంటే వైయస్సార్ పార్టీ ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి 25 సంవత్సరాల పాలనలో పొన్నూరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. తిరిగి ఇక్కడ పోటీ చేసే అర్హత కోల్పోయారన్నారు. సంఘం డైరీ ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలలో లబ్ధి పొందేందుకు సంఘం డైరీ ద్వారా తాఇలాలు పంచే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో పెను మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యారంగంలో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను మెరుగుపరచడం తో పాటు ఇంగ్లీష్ విద్యను పేదలకు అందజేస్తూ కార్పొరేట్ దీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దు తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు. కులం మతం పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతిష్టించేందుకు ప్రజలు నాగిన్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో కొనసాగుతున్న చేరికలు



వినుకొండ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ప్రభంజనం ఖాయమని 2024 ఎన్నికల్లో వైసీపీ కుప్పం తో సహా 175 స్థానాల్లో గెలుపొందటం ఖాయమని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులుపై 40వేల ఓట్ల మెజార్టీతో తన గెలుపు ఖాయమైందని బ్రహ్మనాయుడు స్పష్టం చేశారు. వినుకొండ పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొల్లాపల్లి మండలంలోని అయ్యన్నపాలెం, మగ్రిపాలెం, మేకలదిన్నే లతో పాటు ఈపూరు మండలం, ముప్పాళ్ళ గ్రామాలకు చెందిన సుమారు 200 కుటుంబాలు టీడీపీ నుండి వైసీపీలో చేరాయి. బొల్లా బ్రహ్మనాయుడు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక నాలుగేళ్లు కనిపించకుండాపోయిన టీడీపీ నాయకులు ఎన్నికలు సమీపిస్తుండటంతో పచ్చి అబద్ధాలు చెప్తూ, కట్టుకథలు అల్లుతూ ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. 2024 ఎన్నికల్లో జీవీ ఓడిపోయి ఇంటికి పోవటం, ఆయనకు వంత పాడుతున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరటం ఖాయమని వారు జోస్యం చెప్పారు.ఎవరి పక్క నుంటే వారి మెప్పుకోసం ప్రయత్నించటం మక్కెనకు బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. సీఎం జగనన్న ఒంటరిగా వస్తుంటే ఓటమిభయంతో కూటమిగా వస్తున్నారని, వినుకొండలోనూ తనను ఎదుర్కోలేక ఒకరికొకరు తోడు దొంగల్లా వస్తున్నారని, అబద్ధాలు, మోసాలతో గెలవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇంటికీ తిరిగినా, ఊరూరు తిరిగినా జీవీకి ఓటమి ఖాయమైందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంచి మెజార్టీతో సీఎం జగన్ ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేసుకొనేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు పలు జాగ్రత్తలు పాటించాలి




తెనాలి,మేజర్ న్యూస్: ఆటో డ్రైవర్లు ఆటోను తన నియంత్రణలో ఉంచుకొని ఆటోలను నడపాలని డిఎస్పీ బి.రమేష్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో డివిజన్ లోని ఆటో డ్రైవర్లతో రోడ్డు ప్రమాదాల నివారణ వాటిపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల ఓవర్‌లోడింగ్,ప్రమాదకరమైన డ్రైవింగ్,రాంగ్ పార్కింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ ఆటోలో డీజే సౌండ్స్ వివరణ గురించి ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వన్,టూ,త్రీ పట్టణముల సిఐలు,రూరల్ ఎస్ఐ పాల్గొన్నారు.

# తుమ్మూరు కోట లో ఎన్నికల ప్రచారంలో బ్రహ్మారెడ్డికి బ్రహ్మారథం



రెంటచింతల మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వమే అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తోడ్పడుతుందని మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. రాత్రి మండలంలోని తుమృకోట, కొత్తగంగరాజుపల్లె గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలన్నా యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా తెదేపా ప్రభుత్వ వల్లనే సాధ్యమన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. వీరి వెంట పోట్ల సతీష్ వు. పున్నారావు జానీ పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులున్నారు.

# విప్లవనాత్మక సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం జగన్





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచనలు చేయని విధంగా పేదల కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి వినూత్న విప్లవనాత్మక సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పడానికి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే ప్రత్యక్ష నిదర్శనమని మచిలీపట్నం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రకటించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో గత కొంతకాలంగా విజయవంతంగా జరుగుతున్న "గడప గడపకు సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా శనివారం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 48వ డివిజన్ నిజాంపేట వంగవీటి మోహన రంగా బొమ్మ కూడలి నుంచి ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. స్థానిక డివిజన్ ఇంచార్జ్ శింగంశెట్టి గోపి విశ్వ చంద్ (చందు), మచిలీపట్నం పార్లమెంటరీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ తనయుడు రామ్ చరణ్ తో కలిసి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్థానిక నిజాంపేట వాసుల ఇంటి ఇంటికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు అందించిన సంక్షేమంపై చెప్పుకోవడానికి తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు వందల అంశాలు ఉన్నాయని, అందుకు కృతజ్ఞతగా ఏ మూలకు వెళ్లినా ప్రజలు విశేషంగా ఆదరించి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మీరు వచ్చినా రాకపోయినా మా మద్దతు మీకే అని ప్రజలు వాడవాడన చెబుతున్నారన్నారు. తమ కుటుంబాలలో విద్య, వైద్యం, వైఎస్సార్ ఆసరా, చేయూత తదితర సంక్షేమ పథకాలలో లబ్ది పొందామని బహిరంగంగా పేర్కోవడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ అయిదేళ్ల పాలన కాలంలో మచిలీపట్నం నియోజకవర్గంలోనే అభివృద్ధి పరిశీలిస్తే, మచిలీపట్నం పోర్టు, ప్రభుత్వ వైద్య కళాశాల, ఫిషింగ్ హార్బర్, 26 వేలమందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత తమ పార్టీదేనని అన్నారు.

మచిలీపట్నం ప్రజలు అబద్ధాలు నమ్మరని, అసత్యాలను ప్రచారం చేస్తే, మీరే ప్రజాక్షేత్రంలో అబాసు పాలవుతారని పేర్ని కిట్టు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాము ప్రజలనే నమ్ముకొన్నామని, తాము ఇంకొకరిపై విమర్శలు చేయమని అన్నారు. ఎన్నికల ప్రచారం చేసుకోవడంలో తప్పు లేదు కానీ, మీడియా కెమారాల ముందు అవాస్తవాలు మాట్లాడి నవ్వులపాలవ్వకండని సూచిస్తున్నా అంటూ పేర్ని కిట్టు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇన్చార్జులు, సర్పంచులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్రిత సాయిలో మెగా రక్తదాన శిబిరం







**కంచికచర్ల ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** మండలంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం శనివారం జరిగిందని కళాశాల కార్యదర్శి కే రామ్మోహనరావు తెలిపారు. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ వారి సౌజన్యం తో ఈ మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అమ్రిత సాయి యన్.యస్.యస్ ఆధ్వర్యంలో, ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ అచ్యుత బాబు కామినేని, వారి బృందం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్త దాన శిబిరాన్ని కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం దొరకక పోవటం వల్ల చాలా మరణాలు సంభవిస్తున్నాయని, వీటిని ఆపాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 3 నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చునని, దీని వలన మీరు ఆరోగ్యం గా ఉండడమే కాకుండా, రక్తం అవసరమైన వారికి జీవితాన్ని ఇచ్చిన వారు అవుతారని తెలియ చేసారు.

ఈ శిబిరంలో మొత్తం 102 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ రక్త దాన శిబిరంలో అమ్రిత సాయి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, యన్.యస్.యస్ కో ఆర్డినేటర్ పి.శ్రీనివాస రావు, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# సేవా గుణం సంతృప్తికి మార్గం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సేవ చేసే అలవాటు వున్న వారు సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతారని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ సహకారం తో ఐక్యం ఫౌండేషన్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఉపకులపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదానం, రక్తదానం, అన్నదానం, శ్రమదానం అన్ని సేవా కార్యక్రమాలలో భాగమేనని పేర్కొన్నారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి ఏ వెంకటరావు మాట్లాడుతూ ఒక ప్యాకెట్ రక్తం తో ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చని చెప్పారు. అందువల్ల యువత రక్త దానం చేయడం కోసం ముందుకు రావాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సహాయ ఆచార్యులు డా.పి పావని మాట్లాడుతూ కొన్ని వ్యాధుల బారిన పడిన వారికి నెల నెల తప్పకుండా రక్తం ఎక్కించవలిసిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల రక్త నిల్వలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఐక్యం ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఏ శ్వేతా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు స్వరూపా, కవిత, గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో అరవై మంది విద్యార్థులు రక్త దానం చేశారు.



## శానిటేషన్ డ్రైవ్ కమిషనర్ హేమమాలిని పరిశీలన

**నందిగామ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** పట్టణంలోని 1వ వార్డులో కుమ్మరి బజార్ లో జరుగుచున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో మునిసిపల్ కమిషనర్ కె.హేమ మాలిని శనివారం పరిశీలించారు. వీధులలో రోడ్ల ప్రక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించటంతో పాటు రోడ్ల పై జరుగుచున్న బ్రషింగ్ పరిశీలించారు. హై వే వద్ద కల్వర్టలో పూడిక తీయటాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలవలలో తొలగించిన పూడికలను ఎప్పటికప్పుడు తొలగించటం వల్ల దోమల నివారణ జరుగుతుంది అని అన్నారు. వార్డులో జరుగుచున్న దోమల మందు పిచికారి తో పాటు సాయంత్రం సమయంలో జరుగుచున్న దోమల మందు ఫాగింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పాల పౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం



**కృత్తివెన్ను ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** ఉప్పాల పౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పడతడిక-చిన్న గొల్లపాలెం వారది వద్ద శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉప్పాల రాంప్రసాద్ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం తెలిపారు. వేసవి తాపం అధికమవడం వడగాల్పులు వేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయనే ఉద్దేశంతో ఉప్పాల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ చలివేంద్రాలలో చల్లని త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శనివారం నాలుగవ రోజు ప్రచారంలో భాగంగా బచ్చుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గరలో భక్తులను హస్తం గుర్తుకు ఓటు వేయాలని మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అబ్దుల్ మతీన్ అభ్యర్థించారు. ప్రచారంలో కోక ఫణి భూషణ్ చిలుకోటి ప్రసాద్ రజియా సుల్తానా నూరుద్దీన్ డాక్టర్ గౌస్ మొహిద్దిన్ మహమ్మద్ ఆరిఫ్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. శనివారం అవనిగడ్డ 2 వ వార్డులోని కాలువ గట్టు సమీపంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జివి నగరాయులు, సీనియర్ నాయకులు భోగాధి చంద్రశేఖర్, నియోజకవర్గ కౌలు రైతుల కన్వినర్ భూపతి సుబ్రహ్మణ్యం ఆద్వర్యంలో జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచి మాట్లాడారు.